లక్ష్మీనృసింహుడికి నిత్యారాధనలు

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, మే10 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి శుక్రవారం నిత్యారాధనలు శాస్త్రోక్తంగా సాగాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ, అమ్మవారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. సుమారు 9 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.23,58,348 ఆదాయం సమకూరినట్లు ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), మే10 : బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని సర్వేపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో పార్టీ మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మేడి వెంకన్న, నాయకులు అశోక్‌రెడ్డి, రవీందర్, మాజీ సర్పంచ్ వెంకటేశం, యాదగిరి, నరేశ్, సురేశ్, పాండు పాల్గొన్నారు.

గూడూరు టోల్‌ప్లాజా చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న నవీన్ షైనీ

ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా చూడాలి

- పార్లమెంట్ ఎన్నికల భువనగిరి నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ నవీన్ షైనీ

బీబీనగర్/చౌటుప్పల్‌రూరల్, మే 10 : ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా చూడాలని పార్లమెంట్ ఎన్నికల భువనగిరి నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ నవీన్ షైనీ సూచించారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని తూఫ్రాన్‌పేట, పంతంగి గ్రామాల్లోని చెక్‌పోస్టులను, బీబీనగర్ మండలం గూడూర్ చెక్ పోస్ట్, రాఘవాపురంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, బీబీనగర్ ఎస్ఐ రమేశ్, పోలీసు అధికారులు ఉన్నారు.


రామన్నపేట : బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు

భక్తిశ్రద్ధలతో బసవేశ్వర జయంతి

రామన్నపేట, మే10: మహాత్మా బసవేశ్వర స్వామి 891 జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మఠం శశిధర్‌పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మోకాళ్ల వీరేశ్ మాట్లాడుతూ సిద్ధాంత శిఖామణి ప్రాతిపదికగా అన్నికులాల ప్రజలను ఏకం చేసేందుకు బసవేశ్వరుగు కృషి చేశాడన్నారు. కార్యక్రమంలో మోకాళ్ల శివకుమార్, ఆళ్ల హరికృష్ణ, బాలకృష్ణ, సురేశ్, శివకుమార్, కొండప్ప, శేఖర్, శ్రీశైలం, అన్నపూర్ణ, గాయత్రి, కవిత పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ కేంద్రంలో బసవేశ్వర మైత్రీ సేన ఆధ్వర్యంలో శుక్రవారం బసవేశ్వరస్వామి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కర్ణ భక్త సంక్షేమ సంఘం హైదరాబాద్ వారు బసవేశ్వరస్వామి జీవిత చరిత్ర పురాణాన్ని వివరించారు. కార్యక్రమంలో సేన అధ్యక్షుడు శలా సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కాసా కోటి నాగులు, ప్రధాన కార్యదర్శి అందకోటి మణికంఠ, సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, కోశాధికారి ఆదివీర గణేశ్, సభ్యులు గుడిమెట్ల మల్లికార్జున్‌రావు, అందికోటి వెంకటేశ్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పోస్టల్ డిపాజిట్ బాండ్‌ను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్, మే 10 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పందుల అశోక్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడితో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతడి మూడేండ్ల కూతురి పేరు మీద పోస్టాఫీస్‌లో రూ.93వేలు ఫిక్స్ చేసి బాండ్‌ను కుటుంబ సభ్యులకు అందించారు.

బాధిత కుటుంబానికి ..

భూధాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజన్న మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. అతడి కుటుంబాన్ని సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ కాటమరాజు శివ, కాసుల చిన్న సత్తయ్య, సుర్వి శ్రీనివాస్ ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలి

- క్యామ మల్లేశ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బొమ్మలరామారం : ప్యారారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): కారు గుర్తుకు ఓటు వేయాలని మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బొమ్మలరామారం, మే10 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ విజయం ఖాయమని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ప్యారారం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతతూ గత కేసీఆర్ ప్రభ్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల కాలంలోనే ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్సింహ, జూపల్లి భరత్, నాయకులు పాల్గొన్నారు.

రాజాపేటలో ప్రచారం

రాజాపేట : బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోరుతూ శుక్రవారం మండలంలోని రాజాపేట, నెమిలే గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర్‌రెడ్డి, మహేంద్రయువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, పార్టీ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సీసీ బ్యాంక్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం, సందిల భాస్కర్‌గౌడ్, సట్టు తిరుమలేశ్, ఎర్రగోకుల జశ్వంత్, బిల్లకుదురు రాజు, కాకల్ల ఉపేందర్, మర్ల నాగరాజు, గుర్రం నర్సింహులు, రేగు సిద్దులు, మోత్కుపల్లి బాలకృష్ణ, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : క్యామ మల్లేశ్‌కు మద్దతుగా మండలంలోని రాఘవాపురం, పుల్లాయిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, నాయకులు ధనలక్ష్మి, అరుణ, మాధవి, శంకరమ్మ, పురుషోత్తంరెడ్డి, రాంబాబు, నవీన్, సత్తయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్ గౌడ్ పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ఇంటింటి ప్రచారం

సంస్థాన్ నారాయణపురం : క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెర్కుపల్లి బీరయ్య, కార్యదర్శి బుచ్చయ్య, నాయకులు దోనూరి శేఖర్‌రెడ్డి, రాచకొండ నరసింహ, ఎడ్ల లింగయ్య, కర్ణాకర్, ప్రవీణ్, లింగస్వామి పాల్గొన్నారు.

బోగారం గ్రామంలో..

రామన్నపేట : బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని బోగారం గ్రామంలో ఇంటిఇంటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, బద్దుల రమేశ్, బత్తుల వెంకటేశం, పోతరాజు సాయికుమార్, జాడ సంతోష్, సాల్వేరు అశోక్, గర్దాసు విక్రం, బాలగోని శివ, రామిని లక్ష్మణ్, లవణం రాము పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షుడు చేరాల నరసింహ, కోఆప్షన్ సభ్యుడు అజ్జు, నాయకులు తంగేడ్ల దశరథ, కొయ్యడ అరుణ్, కిరణ్, ప్రభాకర్‌చారి, శేఖర్, వంగూరి సతీశ్, గోశిక కార్తీక్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీ అందించాలి

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మద్దుసాని కిరణ్‌రెడ్డి, డేగల పాండరి, పబ్బు వెంకటరమణ, కొండూరి వెంకటేశం, అయిటిపాముల సత్యనారాయణ, నిమ్మల శ్రీనివాస్, భిక్షపతి, శంకరయ్య, విష్ణుచారి, సత్యరాములు, శంకర్‌రెడ్డి, పాండురెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని 12, 13, 29 వార్డుల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పట్టణం అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, లబ్ధిపొందిన వారంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌కు మద్దతుగా ప్రచారం

భువనగిరి కలెక్టరేట్ : బీఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని వీరవెల్లి గ్రామంలో రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కంచి మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కంచి లలితామల్లయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక యాదగిరి, మాజీ ఎంపీటీసీ చింతల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రేగు వెంకటేశ్, పీఏసీఎస్ డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నాయకులు తోటకూరి పరమేశ్, దయాల మహేశ్, రేగు శ్రీశైలం, గంగసాని చంద్రారెడ్డి, చిన్నం శ్రీశైలం, తంబాల నీలయ్య, రేగు సిద్దులు, రేపాక నరసింహ, చందుపట్ల మల్లయ్య, నల్లమాస పారిజాత, సర్దార్ శోభా పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : కొలనుపాకలోని డబుల్‌బెడ్రూమ్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ : మొగిలిపాకలో వృద్ధురాలిని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : నెమిలె గ్రామంలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర్‌రెడ్డి


రాజాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు

చౌటుప్పల్ : క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

భువనగిరి అర్బన్ : 29వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట : బోగారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : కారు గుర్తుకు ఓటు వేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్నన బీఆర్ఎస్ నాయకులు


తుర్కపల్లి : క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని వీరారెడ్డిపల్లిలో కూలీలను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం : కొత్తగూడెంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


భువనగిరి కలెక్టరేట్ : వీరవెల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కంచి మల్లయ్య

రేషన్ బియ్యం పట్టివేత

వలిగొండ, మే10: మండల కేంద్రానికి చెందిన నువ్వుల శ్రీను ఇంటిపై శుక్రవారం ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి అక్రమంగా నిల్వ చేసిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యాన్ని సీజ్ చేసి శ్రీనుపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం పట్టివేత

వలిగొండ, మే10: ఆటోలో అక్రమంగా మద్యం రవాణా చేస్తుండగా శుక్రవారం ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కన్నెబోయిన ప్రవీణ్ తన ఆటో ట్రాలీలో సుమారు 93.78 లీటర్ల మద్యాన్ని తరలిస్తుండ పోలీసులు దాడి చేసి పట్టుకొని సీజ్ చేశారు. ఈ మద్యం విలువ రూ.1,03,158 ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆటోని సీజ్ చేసి, ప్రవీణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

వాహనాల తనిఖీల్లో రూ.1.23లక్షల పట్టివేత

ఆత్మకూరు(ఎం),మే10 : మండల కేంద్రంలోని ప్రధానరోడ్డుపై గురువారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మండలంలోని పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన బత్తిని ప్రవీణ్, బైక్‌పై భువనగిరి వైపు వెళ్తుండగా పోలీసులు అతడిని తనిఖీ చేయగా రూ.1,23,800 లభించడంతో స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించి ఆధారాలు చూపక పోవడంతో దానిని డీటీఓకు అందజేసినట్లు ఎస్ఐ నాగారాజు తెలిపారు.

బీజేపీ మళ్లీ గెలిస్తే దేశం సర్వనాశనమే

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

సభలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

సంస్థాన్‌నారాయణపురం, మే10: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచి కేంద్రంలో మోదీ మళ్లీ ప్రధానమంత్రి అయితే దేశం సర్వనాశనం అవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ పాలనలో దేశం రావణకాష్ఠంలా మారిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. పొరపాటున కూడా బీజేపీని అధికారంలోకి రానివ్వద్దని ప్రజలను కోరారు. రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న బీజేపీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని పిలుపునిచ్చారు. సభలో సీపీఎం నాయకులు స్కైలాబ్ బాబు, దోనూరి నర్సిరెడ్డి, మర్రి వసంత, దొండ యాదవరెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, పిట్ట రాములు, దొంతగోని పెద్దులు, అమరేందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఈత చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎక్సైజ్, పోలీసు అధికారులకు రాయగిరి గౌడసంఘం నాయకుల వినతి

భువనగిరి కలెక్టరేట్, మే 10 : పట్టణంలోని రాయగిరి చెరువుకట్ట సమీపంలోని కుమ్మరి వారి మన్యంలోని ఈత, తాటి చెట్లను జేసీబీతో తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని రాయగిరి గౌడసంఘం నాయకులు కోరారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్, రూరల్ ఎస్ఐ, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలను అందించి మాట్లాడారు. ఈత, తాటి చెట్లను తొలగించి గీత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గడ్డమీది చంద్రయ్యగౌడ్, నాయకులు సూదగాని పెద్ద నర్సిహ, బాలమల్లేశ్, సార నర్సిహ, డి. వెంకటేశ్, మల్లేశ్, గణేశ్, చంద్రయ్య, నరేశ్, కృష్ణ, ప్రవీణ్, దశరథ, లక్ష్మణ్, జితేందర్, నర్సిహ పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై వైద్య సిబ్బందికి అవగాహన

భువనగిరి అర్బన్, మే 10: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని వెటర్నరీ హాల్లో మెడికల్ ఆఫీసర్లకు రోగుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాధులపట్ల అవగాహన కలిగి ఉండి దానిని ముందుగానే గ్రహించి తగిన వైద్యం చేయించుకోవడంతో పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులు వాటి చికిత్సపై, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఓరల్ హెల్త్, పాలియేటివ్ కేర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు యశోద, శిల్పిని, డాక్టర్లు ప్రీతిస్వరూప్, శ్రీవాణి, వంశీ, సుమన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

వలిగొండ : అర్రూరులో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- సీఐ వెంకటేశ్వర్లు

వలిగొండ, మే10: పార్లమెంట్ ఎన్నికలల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండలంలోని అర్రూరు గ్రామంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఎన్నికలకు ఆటంకం కల్గించినా, శాంతి భద్రతలకు విఘాతం కల్గించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేందర్‌లాల్, ఏఎస్ఐ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కేంద్ర బలగాల అధికారి అశోక్ పాల్గొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు : మండలకేంద్రంలోని ప్రధాన రహదారుల్లో శుక్రవారం పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నాగరాజు, కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

సంఘం అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న సభ్యులు

ట్రాక్టర్ ఓనర్ల యూనియన్ కార్యవర్గం

అడ్డగూడూరు, మే 10: మండల కేంద్రంలో శుక్రవారం ట్రాక్టర్ ఓనర్లు సమావేశమై శ్రీరామ ట్రాక్టర్ ఓనర్ల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా బోయపల్లి కంట్లం, ఉపాధ్యక్షుడిగా బైరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్యదర్శులుగా సోమిరెడ్డి పురుశోత్తంరెడ్డి, గూడెపు మహేశ్, కోశాధికారిగా బాలెంల రామకృష్ణ, నాగులపల్లి బీరప్ప, సహాయ కార్యదర్శిగా దాసరి బాలకృష్ణ, పూజారి సైదులు, గౌరవాధ్యక్షుడిగా బైరెడ్డి నర్సిరెడ్డి, మాదాను ఆంథోని ఎన్నికయ్యారు.